నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 22, ఫిబ్రవరి 2024
పేజీలు: 04

## పుకార్లు నమ్మొద్దు..

- వనపర్తిలో చిన్నపిల్లలను ఎత్తుకపోవడంలో నిజం లేదు..
- వనపర్తి పట్టణ ఎస్సై జయన్న

2



# అక్రమ ఇసుక రవాణాపై అధికారుల స్పందన..

## రాయనపేట ఇసుక రేవును పరిశీలించిన తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్




1వ ఫోటో: 21.02.2024న నేటి ఫోకస్ న్యూస్‌లో ప్రచురితమైన కథనం..

2వ ఫోటో: రాయనపేట ఇసుక రేవును పరిశీలిస్తున్న తహసీల్దార్ పున్నం చందర్

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 21:

మండల పరిధిలోని రాయన్నపెట ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రేవు నుంచి రోజుకు పదుల సంఖ్యలో ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా అదే గ్రామానికీ చెందిన కొంతమంది ఇసుక మాఫియా ముఠా గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని పేపర్లో వచ్చిన కథనాన్ని చూసి బుధవారం తాసిల్దార్ పున్నం చందర్ ఆర్ ఐ లక్ష్మణ్ వెంటనే స్పందించి రాయనపేట ఇసుక రేవు దగ్గరికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పున్నం చందర్ మాట్లాడుతూ. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దర్ అనిశెట్టి పున్నం చందర్ తెలిపారు. ఒక కూపున్‌కు ఒక టిప్పు ఇసుకకు మాత్రమే అనుమతి ఉందనీ, కూపన్‌లో ఉన్న సమయంలోనే తోలకాలు జరపాలని అన్నారు. జరపాలని లేనియెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ తాసిల్దార్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.






## ఆడపిల్లలపై వివక్ష చూపొద్దు

- పెద్దమందడి జెడ్పి హైస్కూల్లో బాలల పరిరక్షణ, చైల్డ్ హెల్ప్‌లైన్‌పై అవగాహన..

2

## అంబేద్కర్ హౌట్స్‌లో మంచినీటి కలెక్షన్స్ ప్రారంభం

2



# అంబేద్కర్ హౌట్స్‌లో మంచినీటి కలెక్షన్స్ ప్రారంభం

● ఎన్నో సంవత్సరాల మంచినీటి సరఫరా కళ నెరవేరుతున్నందున స్థానికులు హర్షం..

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

కంటోన్మెంట్ నియోజకవర్గ 3వ వార్డు అంబేద్కర్ హౌట్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి కలెక్షన్ లను ఎమ్మెల్యే లాస్య నందిత, 3వ వార్డు బోర్డు మాజీ సభ్యురాలు అనిత ప్రభాకర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో తన తండ్రి సాయన్న ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎమ్మెల్యే ఫండ్ తో పాటు, కంటోన్మెంట్ బోర్డు ఫండ్ తో మంచినీటి కలెక్షన్స్ పైప్ లైన్ ఏర్పాటు చేయించారని, నేడు మంచినీటి కలెక్షన్స్ ప్రారంభమయ్యాయని త్వరలోనే ఎన్నో సంవత్సరాల సమస్య పరిష్కారమయి, 40 మంచినీటి కలెక్షన్స్ ద్వారా తాగునీటి వసతి ఏర్పడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్, ప్రజా చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట రాములు, రోశప్ప, బాలు నాయక్, గంగులి నాయక్, కాశి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పుకార్లు నమ్మొద్దు..

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్):

గత కొన్ని రోజుల నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలో చిన్నపిల్లలను ఎత్తుకు వెళ్లడానికి ఒక ముఠా మహిళా గ్యాంగ్ సంచరిస్తుందని వస్తున్న పుకార్లను నమ్మవద్దని వనపర్తి పట్టణ ఎస్ఐ జయన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లలను కిడ్నాప్ చేసి తరలించుకపోవడానికి కొంతమంది మహిళలు వనపర్తిలో సంచరిస్తున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు కథనాన్ని ఎస్సై జయన్న తిప్పి కొట్టారు. గాంధీ చౌక్ ఏరియాలో ఒక మహిళ చిన్న పిల్లలను ఎత్తుకు పోతున్నట్లు ఆమెను పట్టుకొని సోషల్ మీడియాలో వైరల్ చేయడం మంచిది కాదని సూచించారు. పెబ్బేరు మండలం చెలిమిళ్ళ గ్రామానికి చెందిన ఒక మహిళ జీవనోపాధి కోసం బొంతలు కుట్టడానికి వనపర్తిలో తిరుగుతున్న సందర్భంలో కొంతమంది ఆమెను పట్టుకొని చిన్న పిల్లల ముఠాను పట్టుకున్నట్లు ప్రచారం చేయడం భావ్యం కాదని అన్నారు. ఇప్పటి కైనా తప్పుడు ప్రచారాలను మానుకోవాలని సోషల్ మీడియాలో అనవసరమైన విషయాలను వైరల్ చేయవద్దని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉన్నది ఉన్నట్లు ఒకటికి రెండుసార్లు పరిశీలించుకుని సోషల్ మీడియాలో పోస్టులు చేయాలని అనవసర విషయాలు చేయకుండా ప్రజలకు ఉపయోగపడే విషయాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆడపిల్లలపై వివక్ష చూపొద్దు

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):

ఆడపిల్లలపై వివక్ష చూపరాదని బాలల పరిరక్షణ, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం సూపర్వైజర్ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం పెద్దమందడి జెడ్పి హైస్కూల్లో విద్యార్థినీలకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో బాలల పరిరక్షణ, చైల్డ్ హెల్ప్ విభాగాలపై పలు సూచనలు చేశారు. ఆడపిల్లలకు ఏదైనా ఆపద సంభవిస్తే వెంటనే 1098 లేదా 1121 00181 అత్యవసర సేవల టోల్ ఫ్రీ నంబర్లను ఉపయోగించుకోవాలని కోరారు. అమ్మాయిలు తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి ఉన్నత విద్యను అభ్యసించి వారి గౌరవ మర్యాదలు కాపాడాలని చెప్పారు. మగ పిల్లల కంటే తాము తక్కువ కాదనే భావనతో శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. సమాజంలో ఆడపిల్లలపై వివక్షత చూపకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీనాథ్ హెడ్ కానిస్టేబుల్ రాజేందర్రెడ్డి చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ రవి రాజు తదితరులు పాల్గొన్నారు.




## సూత్రధారులే పాత్రదారులు అనేలా

# బ్రాహ్మణపల్లి సహకార సంఘం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఫిబ్రవరి 21:

వివరాలలోకి వెళ్తే  బ్రాహ్మణపల్లి మరియు రాపల్లి గ్రామ సహకార సంఘం ఆనాడు గౌరవ సర్పంచ్ మందడపు తిరుమలరావు మరియు రెండు గ్రామాల పెద్దలుతో కలిసి సుదీర్ఘంగా చర్చించి సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కొలువుతీరిన కొత్త పాలకవర్గం గతంలో సీఈఓగా పని చేసినటువంటి నారగాని వెంకటేశ్వర్లు అనే వ్యక్తి భారీగా సొసైటీలో ధనాన్ని దుర్వినియోగం చేసి ప్రక్కదారి మల్లించాడు..ఆ కుంభకోణాన్ని బయటపెట్టిన పాలకవర్గం,సీఈఓ వెంకటేశ్వర్లును తొలగించడం జరిగింది.వెంటనే తాత్కాలిక సీఈఓగా చేపూరి నాగరాజుని 26-10-2020 న నియమించారు.అప్పటి నుండి ఒక డైరెక్టర్ మరియు పత్రికా ముసుగులో ఉన్న ఒక విలేకరి మిలాఖత్ అయి అనేక సార్లు సొసైటీ మీద తప్పుడు కథనాలు రాయించారు. తాజాగా ది 20-02-2024 న సొసైటీలో జరిగిన పాలకవర్గ సమావేశంలో గతంలో భారీ కుంభకోణానికి అవినీతికి పాల్పడిన సీఈఓ నారగాని వెంకటేశ్వర్లని మళ్లీ నియమించాలని (నారగాని వెంకటేశ్వర్లు గతంలో సిపిఐ అనుబంధ సంఘం ఏఐటీయూసీ పనిచేయడం గమనార్హం) ఆ డైరెక్టర్ శత విధాలుగా ప్రయత్నం చేస్తూ, నారగాని వెంకటేశ్వర్లునే ఉంచాలని వాదించగా, తోటి సభ్యులతో పట్టుబట్టగా,70 లక్షలు రూపాయలు ( ఇందులో ఎవరి వాటా ఎంతో అని ప్రజలు చర్చించుకుంటున్నారు )అవినీతి చేసిన ఆ సీఈఓ ని ఎలా మరలా కొనసాగిద్దాం అని, అది మన సొసైటీ భవిష్యత్తుకి మాయని మచ్చ అవుతుందని అతన్ని నియమించడం కుదరదని డైరెక్టర్ తోట వెంకటేశ్వర్లు,గొల్లమందల కృష్ణవేణి గార్లు సిపిఐ కి చెందిన ఆ డైరెక్టర్‌తో గంటసేపు తీవ్రవాగ్వాదం జరిపి సీఈఓ గా వెంకటేశ్వర్లు నియామకాన్ని తిరస్కరించి బయటికి వచ్చారు. ఇందులో ఎటువంటి రాజకీయ పార్టీల ఒత్తిడి గాని, ప్రాద్భలం గాని లేదని దీనిని కావాలని చాలా రోజుల నుండి పొంచి ఉన్న ఆ డైరెక్టర్ మరియు పత్రికా ముసుగులో ఉన్న విలేకరి,తిరుమలరావు ఉండగా తమ ఆటలు సాగవని అక్కసుతోని, కక్ష్య పూరితంగా కావాలని మందడపు తిరుమలరావు పై బురదజల్లే ప్రయత్నం చేస్తూ రెండు గ్రామాల మధ్య వైరాగ్యాలు సృష్టిస్తూ,అసత్యాలు తప్పుడు వార్తలు ప్రచురించారు.తిరుమలరావు యొక్క పార్టీ కమిట్మెంట్, మరియు అతను నీతి నిజాయితీపరుడని, అతనిపై కావాలనే విష ప్రచారం చేస్తున్నారని,మా సొసైటీకి ఎటువంటి ఇబ్బందులు వచ్చిన ధాన్యం కొనుగోలు, తరలించే విషయంలో ఎల్లవేళలా రైతులకు ఆటంకం కలగకుండా సహకరించిన ఉన్నతమైన వ్యక్తి అని పార్టీలకు అతీతంగా రెండు గ్రామాల ప్రజలు బహాటంగానే చర్చించుకోవడం కోసమెరపు.బ్రాహ్మణపల్లి సహకార సంఘం పై, మరియు మాజీ సర్పంచ్ తిరుమలరావు పై పత్రికలో వచ్చిన కథనం చూసి బాధపడ్డాను.సొసైటీ లాభర్జనలో నడవడానికి తిరుమలరావు విశేషమైన కృషి చేసాడు. బ్రాహ్మణపల్లి సహకార సంఘం పాలకవర్గం.

## 8 సంవత్సరాల అగ్రిమెంట్ ఉన్నప్పటికీ

# ఖాళీ చేయమనడం దుర్మార్గం

● నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన జిమ్ము నిర్వాహకులు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని కారానాలో ఉన్న జిమ్ నిర్వాణ వివాదాస్పదంగా మారింది. బిల్డింగ్ ఓనర్స్, జిమ్ము నిర్వాహకుల మధ్య వివాదం నెలకొనడంతో ఆ ప్రాంతాల్లో కొంచెం ఘర్షణ వాతావరణం నెలకొంది. వివరాల్లో కెళ్తే  కారానాలోని మెక్ డోనాల్డ్ బేకరీ పైన ఉన్న అర్జున్ గౌడ్ విజయ, వనిత అనే వారి వద్ద లీజ్ అగ్రిమెంటు చేసుకొని, పద్మశ్రీ అనే ఓ మహిళ జిమ్ నిర్వహిస్తున్నారు. 10 లక్షలు అడ్వాన్స్ ఇచ్చి నెలకు మూడు లక్షలు కిరాయితో 2018 సంవత్సరం నుండి 8 సంవత్సరాల వరకు జమ్ము నిర్వాహనకు అగ్రిమెంట్ చేసుకున్నామని నిర్వాహకులు వెల్లడించారు. కాగా  ఎలాంటి నోటీసు, సమాచారము ఇవ్వకుండా తమ జిమ్మును ఖాళీ చేయాలని జిమ్ లో ఉన్న వారిని వెళ్లగొట్టి బౌన్సర్లను తీసుకొచ్చి నాపై దౌర్జన్యానికి దిగారని వారు వాపోయారు. తమకు జరిగిన అన్యాయాన్ని నగర పోలీసు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం జరిగేలా ఫిర్యాదు చేస్తామని వారు వెల్లడించారు. తాము బ్యాంకు లోన్ తీసి అప్పులు చేసి దీనిమీద జీవనాధారం ఏర్పరచుకొని జీవిస్తున్న తమకు ఎలాంటి ప్రత్యామ్నాయం లేదని మాకు కొంత సమయం కూడా ఇవ్వకుండా ఇలా ఇబ్బంది పెట్టటం మా వ్యాపారాన్ని దెబ్బతీయటం సమంజసం కాదని వారు అన్నారు.






# మల్కాజ్‌గిరి బరిలో నిలిచి.. గెలుస్తా..

● విజయ సంకల్ప యాత్రలో భాగంగా ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న మల్క..

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరిలో బీజేపీ జెండా ఎగరవేస్తామని, మల్కాజ్ గిరి పార్లమెంట్ ఆశవాహనేత, పల్లవి మోడల్ స్కూల్ అధినేత మల్కా కొమరయ్య అన్నారు. కేంద్రంలో మోడీ, మల్కాజ్ గిరిరిలో మల్కా కొమురయ్య అనే నినాదంతో గ్రౌండ్ వర్క్ పూర్తి చేసుకున్న మల్కా కొమురయ్య, బుధవారం నాడు తాడ్ బందు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రచార రథాలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాల్క కొమరయ్య మాట్లాడుతూ... కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు విజయ సంకల్పయాత్ర నిర్వహిస్తున్నామని చెప్పారు. నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని అవుతారని, తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అచ్చంపేటపై సీఎం ప్రత్యేక దృష్టి

◆ ఎమ్మెల్యే వంశీకృష్ణ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ ఫిబ్రవరి 21:**



అచ్చంపేట నియోజకవర్గంలో రెండు ముఖ్యమైన రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి మన సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నివేదిక సమర్పించారని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. రానున్న రోజుల్లో అచ్చంపేట మీదుగా మరో రెండు జాతీయ రహదారులు అయితవాన్నారు. బెంగళూర్-హైదరాబాద్ జాతీయ రహదారి మధ్యలో ఉన్న భూత్పూర్ రహదారిని వయా నాగర్ కర్నూల్-అచ్చంపేట-మన్ననూర్-మద్దిమడుగు- గంగాలకుంట ఆంధ్రప్రదేశ్ లో శ్రీగిరిపాడు వరకు జాతీయ రహదారిగా పొడిగించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రికి నివేదిక ఇచ్చారన్నారు. రానున్న రోజుల్లో కృష్ణ నది పైన వంతెన నిర్మాణం చేపట్టి, మద్దిమడుగు - మాచర్ల రహదారి ఏర్పాటుకి గ్రీన్ సిగ్నల్ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చారన్నారు. మరొకటి నల్లగొండ, దేవరకొండ, డిండి, అచ్చంపేట, బల్మూర్, లింగాల, కొల్లాపూర్, పెంట్లవెల్లి, కొల్లాపూర్, అలంపూర్, పుల్లూర్ ( కర్నూల్) రహదారిని జాతీయ రహదారిగా అప్ గ్రేడ్ చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రహదారులు కావడం పట్ల తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మధ్య సత్సంబంధాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా కలగంటున్న నల్లమల్ల ప్రజలు కృష్ణ నదిపై ఒంటరి నిర్మాణం అయితే ఈ ప్రాంత ప్రజల బ్రతుకులు మరింత మెరుగుపడతాయని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఎంపీ నిధులతో రూ. 7లక్షలు మంజూరు

◆ రేణుక ఎల్లమ్మ ఆలయానికి రూ. 5లక్షలు

◆ ఐమాక్స్ లైట్స్ కొరకు రూ. 2లక్షలు మంజూరు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 21:**



నాగర్కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు నిధులచే నియోజకవర్గంలో ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయానికి రూ. 5 లక్షలు, అదే గ్రామంలో శివాలయం దగ్గర ఐమాక్స్ లైట్స్ కొరకు రూ. 2 నిధులు మంజూరు కావడం పట్ల ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం డిండి చింతపల్లి, చింతపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ టెంపుల్ నిర్మాణానికి రూ. 5,00,000/- మరియు గ్రామంలో శివాలయం దగ్గర హైమాస్ట్ లైట్ ఏర్పాటుకు రూ. 2,00,000/- నిధుల కావడం పట్ల బుధవారం హైదరాబాదులో ఎంపీ రాములు క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ డిండి చింతపల్లి గ్రామ నాయకులకు అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఎంపీ రాములుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాయిలు, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కాంపల్లి మల్లేష్, భవన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కాంపల్లి సాయిలు, మాజీ వార్డ్ సభ్యులు జ్యోతి సిద్దయ్య, బాలయ్య, మంత్రిబాయి లక్ష్మణ్, నహీం, సుగూరి రామచందర్ తదితరులు ఉన్నారు.

బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# ఫేర్ వెల్ డే వేడుకలు

◆ ముఖ్య అతిథిగా బోనకల్ మండల తాసిల్దార్: పున్నంచందర్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు ఫిబ్రవరి 21:**

బోనకల్ మండల పరిధిలో ఉన్న జూనియర్ కళాశాల లో ఫేర్వెల్ డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ద్వితీయ సంవత్సర విద్యార్థుల కు ప్రథమసంవత్సర విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ పున్నంచందర్ హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ లక్ష్యాలను సాధించటంలో ముందుండాలని, ఉత్తమ ఫలితాలను సాధించి కళాశాల కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రిన్సిపాల్ నళిని శ్రీ కళాశాల గత విద్యాసంవత్సరం లో సాధించిన ఫలితాల ను విద్యార్థుల కు వెల్లడించారు. ఇదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె సూచిం చారు. చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన దాతల సహకారం తో ప్రస్తుతం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల లో, ఎంపీసీ బైపిసి సీఈసీ గ్రూపులనుండి మొదటి స్థానం లో నిలిచిన నలుగురు విద్యార్థుల కు, మార్చ్ 2023 లో జరిగిన ఇంటర్ రెండవసంవత్సర పబ్లిక్ పరీక్షల లో జిల్లా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి వి. నిఖిల్ కు, చొప్పకట్లపాలెం గ్రామం నుండి కళాశాల లో చదువుతున్న విద్యార్థులలో ప్రతిభ కనపరచిన విద్యార్థినికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున బహుకరించారు. అదేవిధంగా కళాశాల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు వి. నిఖిల్ కు 5000 రూపాయలు, ప్రీఫైనల్‌లో వివిధ గ్రూపుల నుండి మొదటి స్థానం లో నిలిచిన నలుగురు విద్యార్థుల కు ఒక్కొక్కరికి 500 రూపాయల ను బహుకరించారు. కళాశాల బోటనీ అధ్యాపకులు రామ కృష్ణ బైపిసి విభాగంలో ప్రతిభ కనపరచిన నలుగురు విద్యార్థులకు నీట్ మెటీరియల్‌ను బహుకరించారు. దాతలందరికి ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కూడా బహుమతులు అందచేశారు. కళాశాలవిద్యార్థులు తమ ఆటపాటలతో అలరించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## బాల సీతమ్మ మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే నివాళులు

**దామరచర్ల (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 21:**

దామరచర్ల గ్రామానికి చెందిన బి.ఆర్.యస్ పార్టీ నాయకులు బాల సత్యనారాయణ తల్లి అయినటువంటి బాల సీతమ్మ (102) వృద్ధాప్యంలో స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు శ్రీ నల్లమోతు భాస్కర్ రావు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి వెంట జడ్పీటీసీ అంగోతు లలిత హాతిరాం నాయక్, మాజీ ఏ.యమ్.సి వైస్ చైర్మన్ కుందూరు వీర కోటి రెడ్డి, ఎం.పి.టీ.సీ బాల లక్ష్మి, వాడపల్లి సర్పంచ్ కొందుటి మాధవి సిద్దయ్య, బుల్లెట్ ఆనంద్, కందుల నాగి రెడ్డి, పడిగేపాటి శ్రీనివాస రెడ్డి, ఘనపురం కృష్ణయ్య, కొందారపు బ్రదర్స్ తదతరులు ఉన్నారు.



## బోనకల్ మండల యువత ఆధ్వర్యంలో రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందజేత

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు ఫిబ్రవరి 21:**

బోనకల్ మండల పరిధిలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు వేడుక లో భాగంగా గత డిసెంబర్ నెలలో బోనకల్ మండల యువత ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసిన విద్యార్థుల కు స్థానిక తహసీల్దార్ పున్నం చందర్ చేతులు మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు, కార్యక్రమ నిర్వాహకుడు మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాలకు బానిస కాకుండా సమాజానికి ఉపయోగ పడే పోరుడి గా ఉండాలని, రక్త దానం అనేది అన్ని దానాల్లో గొప్ప దానం అని, సాధారణ పౌరులు 18సంవత్సరాలు నిండిన వారు తమ జీవిత కాలం లో 168సార్లు రక్త దానం చేయవచ్చు అని, ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడం వల్ల తమ ఆరోగ్యం తో పాటుగా మరొక ప్రాణాన్ని రక్షించవచ్చు అని, రక్తదాన చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ, పూర్వ విద్యార్థి నవీన్ ను అభినందిస్తూ.. సమాజానికి ఉపయోగ పడే సేవలు చేస్తూ, అనేక మందికి ఉపయోగపడటం నిజంగా గొప్ప విషయం అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహింస్తున్న నవీన్ ను తగరం రమేష్‌ను ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేకంగా అభినం దించారు. అనంతరం గత ఏడాది ఎంపీసీ ఫలితాల్లో జిల్లా స్థాయి లో ప్రధమ స్థానం లో నిలిచిన నిఖిల్‌కు ఐదు వేల రూపాయలను చొప్పాకట్ల పాలెం నకు చెందిన ఏడునూతల వెంకటశాశయ్య సరోజినీ దంపతులు అందించారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ పున్నం చందర్, ప్రిన్సిపాల్ నళిని శ్రీ మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దేగల వేలాద్రి, యూడీసీ శ్రీనివాసరావు ఆంగ్ల మధ్యమ ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్ రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు పద్మావతి హిస్టరీ ఉపాధ్యాయులు అంతోటి తిరుపతిరావు, గణిత శాస్త్రం ఉపాధ్యాయులు మురళి.. విలేకరులు మంద సత్యనందం, నిర్వాహకులు.. తగరం రమేష్, కటకం రత్నాకర్ పాల్గొన్నారు.

## బోనకల్ ఎంపీడీవోని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు ఫిబ్రవరి 21:**

బోనకల్ మండల ఎంపీడీవో లకావత్ రాజును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జున్ మాట్లాడుతూ. బోనకల్ మండల అభివృద్ధిలో పరిషత్ కార్యాలయానికి బిఆర్ఎస్ పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని, గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి మండల అభివృద్ధి అధికారిగా మీరు సహకరించాలని ఎంపీడీవోని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, పార్టీ మండల కార్యదర్శి పిపి నాగేశ్వరరావు, నాయకులు వేమూరి ప్రసాద్, ఇటుకల శ్రీను, పాపినేని కృష్ణ , సాధినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ నూతన కమిషనర్ శ్యాంసుందర్

- సన్మానాలు, శుభాకాంక్షలు తెలుపుతున్న పట్టణ ప్రజలు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్)–చారకొండ వెంకటేష్, ఫిబ్రవరి 21:**

అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్యాంసుందర్ కు అచ్చంపేట ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం తన కార్యాలయంలో శాలువలతో సత్కరించి, ఘన స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కొరకు నిరంతరం కూల్చి చేసి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు 24 గంటలు మీ సేవలో ఉంటానని తెలిపారు. నగరంలో ఎలాంటి సమస్య ఉన్న పట్టణ ప్రజలు తక్షణమే మా దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి గౌడ్, మహబూబ్ అలీ, ఎండి గౌస్ పాషా, విష్ణు, అశోక్, బాలకృష్ణ, శివశంకర్, సంతు, పరమేష్, నిరంజన్, యాదగిరి, వెంకటేష్పాల్గొన్నారు.



# దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (డియూడబ్ల్యూజే) మండల కమిటీ ఎన్నిక

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం కేంద్రంలో బుధ వారం దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనుబంధ మండల కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ఏర్పాటుకు ముఖ్య అతిథిగా డియుడ బ్ల్యూజే వ్యవస్థాపకులు రవి ప్రసాద్ పాల్గొనడం జరిగింది. వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి జె. పార్వతయ్య ఆధ్వర్యంలో చిన్నంబావి మండల కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిం ది. దళిత జర్నలిస్టుల సమస్యల పైన, వారి అభ్యున్నతి కోసం 'దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ పనిచేస్తుందని వ్యవ స్థాపకులు రవి ప్రసాద్ తెలిపారు. అనంతరం చిన్నంబావి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. దళిత యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు మండల అధ్యక్షునిగా పెరుమళ్ల వెంకటేష్ , మండల ఉపాధ్యక్షులుగా కురుమన్న, పోతుగంటి చెన్నయ్య, నాగరాజులు, ప్రధాన కార్యదర్శి విష్ణు, సహాయ కార్యదర్శి డి కురుమయ్య, తిరుపతయ్య , ప్రచార కార్యదర్శి కే శివకృష్ణ, నరసింహ, కోశాధికారి శ్యాంప్రసాద్ , సభ్యులు బండారు స్వామి, మీసాల నాగరాజు, మధు, సహదేవుడు, భాను ప్రకాష్ లను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు డి రవిప్రసాద్ మరియు జిల్లా ప్రధానకార్యదర్శి జె .పార్వతయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు చరకొండ బాబు, జయరాములు ఎన్నికైన కమిటీ సభ్యులందరికి ఘనంగా శాలువా తో సన్మానించి శుభకాంక్షలు తెలియజేశారు.






# తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల శ్రమకు గుర్తింపునివ్వాలి..

- చదువుకుంటున్న పాఠశాలకు, పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి..
- భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదిగేందుకు విద్యార్థులకు తరగతి గదులే వేదికలు..
- పసునూరి వనజ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్..

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)–ఫిబ్రవరి 21:**

పట్టణ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపల్ పసునూరి వనజ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదిగేందుకు తరగతి గదులే వేదికలన్నారు. అంతేకాకుండా చదువుకుంటున్న పాఠశాలకు, పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావలసిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థిపై ఉందన్నారు. తల్లిదండ్రుల ఉపాధ్యాయుల శ్రమకు, తగిన గుర్తింపునిచ్చినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకొని సమాజంలో కీలకమైన వ్యక్తులుగా, సమాజ సేవకులుగా పేరు ప్రతిష్టలు తీసుకువస్తారని, ఆదర్శనీయమైన వ్యక్తులుగా , గొప్ప నేతలుగా, సైంటిస్టులుగా చలామనిలోకి వచ్చి పూజ్యనీయ వ్యక్తులుగా కొనియాడ బడతారని అన్నారు. ఏ పనికైనా ప్రణాళిక ముఖ్యమని సెలబస్ ను సబ్జెక్టును విభజించుకుని సాధన చేసినప్పుడే విజయం సాధిస్తారని అన్నారు. విద్యార్థులు బద్దకాన్ని దరిచేరనీయకుండా పారే నదిలా నిత్య చైతన్య శీలీల విద్యార్థులు ఉండాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నారని వారు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తించి వారికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు సాంస్కృతిక ప్రదర్శనలు ఉపాధ్యాయులను, అనుచర విద్యార్థినిలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్ శ్రీవిద్య . ఆలూరి జీనత్, కేసర్, కాలేజీ కోఆర్డినేటర్, స్నేహలత, అకాడమిక్ కోఆర్డినేటర్ రోహిణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




## గంగమ్మ తల్లి మైసమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవనికి హాజరైన చిట్కూల్ మాజీ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్

**ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 21 రైకోడ్ మండలం హస్నాబాద్ న్యూస్ రీపోటర్ పి. మధుకర్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం హస్నాబాద్ గ్రామంలోని చెరువు కట్టపై నిర్మించిన గంగా మాత గుడి మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నీలంమధు ముదిరాజ్ హాజరైనారు వారికి హస్నాబాద్ గ్రామం ముదిరాజ్ బంధువులందరూ ఘనసాగతం పలుకుతూ శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ తర్వాత సమావేశంలో నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి ఆహ్లాదకరమైన వాతావరణవాన్ని మంత్రి దామోదర్ గారి దృష్టికి తీసుకెళ్లి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఇక్కడ మెట్ల గురించి స్వామి ముంగి మహారాజు గారు అడగడంతో వెంటనే ఆ యొక్క పనిని చేపడతానని హామీ ఇవ్వడం జరిగింది నీలం మధు ముదిరాజ్ రాకతో హస్నాబాద్ గ్రామ ముదిరాజుల యువకులు భారీ కేకలతో జై ముదిరాజ్ జై జై ముదిరాజ్ జై జై ముదిరాజ్ నీలం మధు గారి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా లతో ఘనంగా సన్మా నించి సత్కారించారు ఈ యొక్క కార్యక్రమంలో హస్నాబాద్ గ్రామం ముదిరాజ్ సోదరులు మత్స్యకార సంఘం సభ్యులు వివిధ గ్రామా ల అధ్యక్షులు ఉపాధ్యక్షు లు ముదిరాజ్ పెద్దలు చిన్నలు యువకులు ఆడపడుచులు సోదరీ సోదరీమణులు భారీగా హాజరై ఘన స్వాగతం పలకడం జరిగింది.



## మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి
# బీసీలకు ఇవ్వాలి

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 21:**

మిర్యాలగూడ పట్టణంలో బి.సీ సంక్షేమ సంఘం, యువజన సంఘం, విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రోగ్రాం లో బి. సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మార్కెట్ కమిటీ లో బి.సి లకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఒకసారి ఎస్సి మరోసారి ఎస్టి జనరల్ గా రిజర్వేషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సారి జనరల్ మహిళకు కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. జనరల్ స్థానంలో సామాజిక న్యాయం పాటించి బి.సి లకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించాలన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి తోటి జిల్లా మంత్రులు తోటి చర్చించి మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీని బి.సి లకు కేటాయించాలి మిర్యాలగూడ నియోజకవర్గంలో బి.సి లు అత్యధికంగా ఉన్నారు. వెంటనే ఎమ్మెల్యే చొరవ తీసుకొని తక్షణమే చైర్మన్ పదవి బి.సి లకు దక్కేలా కృషి చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బి.సి యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశో, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడు బి.సి యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అజయ్, పట్టణ బి.సి సంఘం అధ్యక్షులు చిలుకల మురళి యాదవ్, రాయ్యంచు నరసింహ, నియోజకవర్గ బి.సి సంఘం నాయకులు గంగాధర్ హరితేజ్ కృష్ణ గౌడు తదితరులు పాల్గొన్నారు.

